మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 49
పేజీలు : 3

శుక్రవారం
05.09.2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ





అక్షరం ఆలయం - అక్షరం ఆయుధం
అక్షరం ఆశయం - అక్షరం అక్షయం
అక్షరాలను సేద్యం చేస్తున్న ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
10వ వసంతంలో "టీ-మీడియా"
మరో ముందడుగు
టీ-మీడియా
న్యూస్ ఛానల్
ఆన్‌లైన్ లింక్ ద్వారా టీ-మీడియా కుటుంబంలో ఉచిత సభ్యత్వం






## కామారెడ్డి జిల్లాలో...

# సీఎం పర్యటన

- భారీ వర్షాలకు దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలన
- శాఖల మధ్య సమన్వయం ఉండాలి..

**టీ మీడియా,సెప్టెంబర్ 4, కామారెడ్డి :** వందేళ్లలో ఎప్పుడూ రానంత వరద కామారెడ్డిలో వచ్చిందని సీఎం రేవంత్? రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మదన్?మోహన్? ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా చూశారని అన్నారు. కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజలకు తోడుగా ఉండాలని నేతలకు ముఖ్యమంత్రి సూచించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో కామారెడ్డి జిల్లాలో దెబ్బతిన్న ప్రాంతాల్లో సీఎం రేవంత్? రెడ్డి పర్యటించారు. లింగంపేట మండలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ప్రస్తుత పరిస్థితిపై ఆరా తీశారు.వరదలకు దెబ్బతిన్న లింగంపల్లి కుర్దు ఆర్? అండ్? బీ బ్రిడ్జ్?ను సీఎం రేవంత్? రెడ్డి పరిశీలించారు. బ్రిడ్జి పరిస్థితిపై ఏర్పాటు చేసిన పోటో ఎగ్జిబిషన్?ను ముఖ్యమంత్రి సందర్శించారు. బ్రిడ్జి నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితులు తలెత్తకుండా బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలన్నారు. బ్రిడ్జ్? కమ్? బ్యారేజీ లేదా బ్రిడ్జ్ కమ్? చెక్? డ్యామ్? తరహాలో నిర్మించాలని తెలిపారు. బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.శాశ్వత పరిష్కారాని ప్రణాళిక సిద్ధం : వరదలకు మైనర్?, మేజర్? ఇరిగేషన్? ప్రాజెక్టుకు దెబ్బతిన్నాయని సీఎం రేవంత్? రెడ్డి తెలిపారు. మీ కష్టాలను, జరిగిన నష్టాలను చూడటానికే ఇక్కడికి వచ్చామని భరోసా కల్పించారు. శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇసుక మేటలు తొలగించుకునేందుకు నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. కామారెడ్డిలో వరదలకు దెబ్బతిన్న పంటలకు పరిహారం అందిస్తామన్నారు. అన్ని సమస్యలు పరిష్కరించే సమస్యలు పరిష్కరించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు.క్షేత్రస్థాయిలో పర్యటించి అధికారులు వరద నష్టాన్ని అంచనా వేయాలని తగు ఆదేశించారు. కామారెడ్డిలోని జీఆర్? కాలనీకి చేరుకున్న సీఎం రేవంత్? రెడ్డి, వరద బాధితులను పరామర్శించి భరోసా ఇచ్చారు. అంతకుముందు కామారెడ్డి జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించి బాధితుల్లో భరోసా నింపారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ లో ఎర్రపహాడ్ వచ్చిన సీఎం, లింగంపల్లి మండలంలోని బురుగిద్దలో దెబ్బతిన్న పొలాలను చూశారు. లింగంపల్లి కుర్దులో వంతెన పరిశీలించారు.

### శాఖల మధ్య సమన్వయం ఉండాలి..

కామారెడ్డి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా.. అధికారులతో సమీక్ష నిర్వహించారు. వరద నష్టం ఎక్కువగా జరగకుండా అప్రమత్తమై, సరైన సమయంలో స్పందించి చర్యలు చేపట్టిన అధికారులను ఆయన అభినందించారు. పరిపాలనా సౌలభ్యం కోసం వివిధ శాఖలను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. క్రైసిస్ మేనేజ్మెంట్ సమయంలో శాఖల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు వివిధ శాఖలతో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. సమస్య వచ్చినప్పుడు రాజకీయాలకు అతీతంగా మానవత్వంతో వ్యవహరించాలని ఆయన చెప్పుకొచ్చారు.

### భవిష్యత్ ప్రణాళికలు రూపొందించాలి..

ఈ సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు పకడ్బందీగా అమలు చేయాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాబోయే 15 రోజుల్లో మరోసారి సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఇంచార్జ్ మంత్రి సీతక్క ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తారని చెప్పారు. ప్రజా ప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించిన సమస్యలను సమీక్షలో సీతక్క దృష్టికి తీసుకురావాలని సూచించారు. నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వం నుంచి రిలీఫ్ ఫండ్‌ను రాబట్టుకోవాలని చెప్పుకొచ్చారు. భవిష్యత్‌లో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత ప్రణాళికలు రూపొందించడానికి అధికారులు కృషి చేయాలని సీఎం వివరించారు.

---

**టి మీడియా, సెప్టెంబర్ 4, నాగర్ కర్నూల్ :** జిల్లాలోప్రకాశం జిల్లా యర్రగొండపాలెం మండలం బోయలపల్లి కి చెందిన గుత్తా వెంకటేశ్వర్లు కుటుంబ కలహాల కారణంగా తన ముగ్గురు పిల్లలను తీసుకుని ఇంటి నుంచి బయటకు వెళ్లి అదృశ్యమయ్యాడు. గత నెల 30వ తేదిన భార్య దీపికతో నెలకొన్న కుటుంబ కలహాల కారణంగా వెంకటేశ్వర్లు తన ముగ్గురు పిల్లలతో బైక్‌పై ఎక్కించుకుని వెళ్లిపోయాడు. ఆ తరువాత వారి జాడ లేకపోవడంతో దీపిక పోలీసులను ఆశ్రయించింది. వెంకటేశ్వర్లు తన ముగ్గురు పిల్లలైన 8 ఏళ్ళ మోక్షిత, 6 ఏళ్ళ వర్షిణి, 4 ఏళ్ళ శివ ధర్మలను బైక్‌పై తీసుకుని గత నెల 30 న ఇంటి నుండి వెళ్ళి పోయాడు. మూడురోజుల తరువాత తెలంగాణ రాష్ట్రం నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలం పెద్ద పూర్ వద్ద పురుగుల మందు తాగి మృతి చెందినట్లు గుర్తించారు%ౌ% అతని డెడ్ బాడీని రాత్రి బోయలపల్లికి తీసుకుని వచ్చి, దహన సంస్కారాలు చేశారు. అయితే ముగ్గురు పిల్లల ఆచూకీ తెలియ లేదు. చంపేసాడా లేక ఎక్కడైనా వదిలేసాడా అనేది తెలియక బంధువులు, పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. వెంకటేశ్వర్లు మృతదేహం లభించిన తెలంగాణాలోని పెద్దపూర్ పరిసర ప్రాంతాల్లో గాలించగా మరో ఇద్దరు చిన్నారుల మృతదేహాలు లభించాయి. ఆ తరువాత పెద్ద పాప మృతదేహం కూడా అక్కడే లభించింది%ౌ% 8 ఏళ్ళ పెద్దపాప మోక్షిత, 6 ఏళ్ళ వర్షిణి, 4 ఏళ్ళ శివ ధర్మల మృతదేహాలు పూర్తిగా కాలిపోయి గుర్తించలేని స్థితిలో దొరికాయి.యర్రగొండపాలెం మండలం బోయలపల్లికి ఎరువుల వ్యాపారి గుత్తా వెంకటేశ్వర్లు తన భార్యతో గొడవపడి గత నెల 30వ తేదిన ముగ్గురు పిల్లలతో బైక్ పై ఇంటి నుంచి బయల్దేరి ఆచూకీ లేకుండా పోయాడు%ౌ% గుత్తా వెంకటేశ్వర్లుకు భార్య దీపిక, కుమార్తెలు మోక్షిత, రఘువర్షిణి, కుమారుడు శివధర్మ ఉన్నారు. ఆయన స్థానికంగా ఎరువుల దుకాణాన్ని నిర్వహిస్తున్నారు. గతనెల 30న పాఠశాల నుంచి వచ్చిన ముగ్గురు పిల్లలను వెంకటేశ్వర్లు బైక్‌పై తీసుకెళ్లారు. అనంతరం ఇంటికి తిరిగి రాకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్ లో దీపిక ఫిర్యాదు చేశారు. పోలీసుల గాలింపులో నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం హాజీపూర్ వద్ద ఓ హెూటల్ సీసీ ఫుటేజ్ ఆధారంగా అక్కడ ఇద్దరు పిల్లలను దించి%ౌ%.పెద్ద కుమార్తెతో చారకొండ మండలం జూపల్లి దాబా వరకు వెంకటేశ్వర్లు బైక్ పై వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారిలోని వెల్దండ మండలం బుర్రకుంట సమీపంలో చెట్ల మధ్య వెంకటేశ్వర్లు విగతజీవిగా పడి ఉండటాన్ని గుర్తించారు. ఆ తరువాత అదే పరిసర ప్రాంతంలో ముగ్గురు చిన్నారులు 8 ఏళ్ళ పెద్దపాప మోక్షిత, 6 ఏళ్ళ వర్షిణి, 4 ఏళ్ళ శివ ధర్మల మృతదేహాలు పూర్తిగా కాలిపోయి గుర్తించలేని స్థితిలో లభించాయి%ౌ% ఈ ఘటనతో వెంకటేశ్వర్లు స్వగ్రామం బోయలపల్లిలో విషాదఛాయలు అలముకున్నాయి.



## ముగ్గురు చిన్నారులను...

# చిదిమేశాడు

## తండ్రే పెట్రోల్ పోసి తగలబెట్టాడు



---

# ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక ఎన్నికలు

- అక్టోబరు నుంచి ఏర్పాట్లు
- జనవరిలోనే జరిగే అవకాశం

**టి మీడియా, సెప్టెంబర్ 4, అమరావతి బ్యూరో :** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు షెడ్యూల్ కంటే మూడు నెలల ముందుగానే జరగనున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే సన్నాహాలు ప్రారంభించింది. చట్టం ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలను ఐదేళ్ల పదవీకాలం ముగియడానికి మూడు నెలల ముందే నిర్వహించే వెసులుబాటు ఉంది. ఆ నిబంధనల ఆధారంగా, ఎన్నికల కమిషన్ 2026 జనవరిలో ఎన్నికలు

మిగతా 3లో..



---

## బర్త్ సర్టిఫికెట్‌లో..

# అవ్వా, తాతయ్య పేర్లు

- ఇదేక్కడి మోసంరా బాబూ
- పేర్ల నమోదు, సవరణ దరఖాస్తుల్లో అవినీతి

**టి మీడియా,సెప్టెంబర్ 4,హైదరాబాద్:** బర్త్‌సర్టిఫికెట్ (జనన ధ్రువీకరణ పత్రం ) అనేది అత్యంత ముఖ్యమైన పత్రాలలో ఒకటిగా మారింది. స్కూల్లో ప్రవేశం నుంచి ప్రభుత్వ పథకాలు, పాస్‌పోర్ట్, ఆధార్ వంటి వాటికి ఈ ధ్రువీకరణ పత్రం తప్పనిసరి. కానీ ఈ హైదరాబాద్ నగరంలో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఈ పత్రాన్ని పొందడం చాలా మందికి ఓ సవాలుగా మారింది.జనన ధ్రువీకరణ పత్రం కావాలంటే రూ.1000 నుంచి రూ.2000 వరకు సమర్పించుకోవాలి. అలాగే ప్రభుత్వ ఆసుపత్రులలో కాన్పు అయిన తల్లిదండ్రులకు మరో తలనొప్పి ఎదురవుతోంది. వైద్య సిబ్బంది వివరాలను తప్పుగా నమోదు చేయడం వల్ల పత్రంలో తప్పులు వస్తున్నాయి. ఒక్కోసారి తల్లిదండ్రుల పేర్లకు బదులు అవ్వా, తాతయ్య పేర్లు నమోదు చేస్తున్నారు. దీని కారణంగా ధ్రువీకరణ పత్రాన్ని సవరించడానికి చాలా సమయం, డబ్బు ఖర్చు చేయాల్సి వస్తోంది.

### ఇవే ఉదాహరణలు

ఇటీవల గాంధీ ఆసుపత్రుల్లో పుట్టిన శిశువుకు ధ్రువీకరణపత్రం తీసుకునేందుకు తల్లిదండ్రులు 2025, జూన్? 23న దరఖాస్తు (సీఎన్ఐ 022502380770) చేసుకున్నారు. కానీ ఇంకా ఆమోదం పొందలేదు. బల్దియా రికార్డుల్లో తండ్రి పేరు నరసింహులుకు బదులు నరసిమ్?లు అని ముద్రించారు. అందులో ఇంటి పేరు కూడా చేర్చలేదు.ఓ చిన్నారి పేరుతో మే 29వ తేదీన 2025లో తల్లిదండ్రులు చేసుకున్న దరఖాస్తు (సీఎన్ఐ 022502359540) దాదాపు మూడున్నర నెలలపాటు చేయలేదు.



పేట్లబురుజు ప్రభుత్వ ఆసుపత్రిలో జన్మించిన శిశువుకు జనన ధ్రువీకరణ పత్రం ఇవ్వాలంటూ నెల కిందట దరఖాస్తు (సీఎన్ఐ 022502420640) చేసుకున్నారు. ఆ శిశువును ఆసుపత్రిలో తల్లిదండ్రుల పేర్లను, ఇంటి పేరు లేకుండా రికార్డుల్లోకి చేర్చారు. ఈ కారణంగా మరోసారి సవరణకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

**సొమ్ము చేసుకొనేందుకే తప్పులు :** గాంధీ, కోఠి ప్రసూతి, పేట్లబురుజు ఆసుపత్రి, జిల్లాల్లో కాన్పులకు వచ్చే వారిలో 90 శాతం రికార్డుల్లో తప్పుగా నమోదవుతున్నాయి. ఇక్కడి సిబ్బంది ఉద్దేశపూర్వకంగా తప్పులు సృష్టిస్తూ సవరణకు డబ్బు చేసుకోవడమే వారి ముఖ్య ఉద్దేశమని బాధితులు వాపోతున్నారు.

### నిబంధనలో ఏంముందంటే

ధ్రువీకరణ పత్రాల్లో పేరు నమోదు, సవరణ దరఖాస్తులు రెండు వారాల్లో ఆమోదం పొందాలి.జీహెచ్?ఎంసీ అధికారులు మాత్రం నెలలపాటు తొక్కిపెడుతున్నాయి. సిబ్బందిని సంప్రదించి లంచం ముట్టజెప్పే వరకు ఆమోదం రావడం లేదు.

**జనన మరణాల చట్టం 1969 ప్రకారం :** ఈ చట్టం ప్రకారం శిశువు పుట్టిన 21 రోజుల్లోపు బిడ్డ జనన ధ్రువీకరణ పత్రానికి నమోదు చేయడం తప్పనిసరి. జనన నమోదు కోసం జీహెచ్ఎంసీ కమిషనర్, రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్లు సంబంధిత అధికారులుగా ఉంటారు.

# చిక్కుప్రశ్నగా చిరాగ్



- అసెంబ్లీ సీట్ల కోసం కేంద్రమంత్రి పంతం
- ఒంటరిపోరుకూ సిద్ధమనే సంకేతాలు

**టి మీడియా,సెప్టెంబర్ 4,పాట్నా:** బిహార్ ఎన్నికల సంగ్రామంలో ముఖాముఖిగా తలపడేందుకు అధికార ఎన్‌డీఏ కూటమి, విపక్ష ఇండియా కూటమి రెడీ అయ్యాయి. ఓ వైపు విపక్షాలను ఎదుర్కొంటూనే, మరోవైపు తమ కూటమిలోని పార్టీల మధ్య సాఫీగా సీట్ల పంపకాలు చేయడంపై ఎన్‌డీఏ ఫోకస్ పెట్టింది. ఈక్రమంలో ఒక మిత్రపక్ష పార్టీ అధినేత ఎన్‌డీఏ కూటమికి చిక్కుప్రశ్నగా మారారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసిన 5 స్థానాల్లోనూ గెల్చిన తన పార్టీ (లోక్ జనశక్తి పార్టీ - ఎల్‌జేపీ)కి ఈసారి వీలైనన్ని ఎక్కువ అసెంబ్లీ సీట్లను ఇవ్వాలని కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ డిమాండ్ చేస్తున్నారు. లేదంటే 2020 అసెంబ్లీ పోల్స్ తరహాలో ఒంటరిపోరుకూ సిద్ధమనే సంకేతాలు ఇస్తున్నారు. దీనిపై ఎన్‌డీఏ కూటమి దిక్సూచి బీజేపీ ఎలా స్పందించబోతోంది? సీట్ల సర్దుబాటు వ్యవహారంలో జేడీయూ అధినేత నీతీశ్‌ను నొప్పించకుండా, చిరాగ్ పాశ్వాన్‌ను మెప్పించేందుకు ఏం చేయనుంది? ఈ కథనంలో చూద్దాం.

### 40 సీట్లు అడుగుతున్న చిరాగ్- 25 ఇస్తామంటున్న బీజేపీ

లోక్ జనశక్తి పార్టీ (ఎల్‌జేపీ) అధినేత, మాజీ కేంద్ర మంత్రి రాంవిలాస్ పాశ్వాన్ 2020 సంవత్సరం అక్టోబరు 8న కన్నుమూశారు. అనంతరం ఆ పార్టీపై పట్టు కోసం రాంవిలాస్ పాశ్వాన్ కుమారుడు చిరాగ్ పాశ్వాన్, సోదరుడు పశుపతి కుమార్ పారస్ మధ్య రాజకీయ యుద్ధం జరిగింది. ఈ పోరాటంలో చివరకు చిరాగ్ విజయం సాధించారు. రాంవిలాస్ పాశ్వాన్ మరణం తర్వాత 2020లో జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అవిభక్త ఎల్‌జేపీ ఒంటరిగా 134 స్థానాల్లో పోటీ చేసింది. అయితే ఒకే ఒక అసెంబ్లీ సీటును గెల్చుకుంది. కానీ 9 సీట్లలో రెండో స్థానంలో నిలిచింది. రాష్ట్రంలో 5.6 శాతానికిపైగా ఓట్లను సాధించి ఎన్‌డీఏ కూటమికి నష్టాన్ని కలిగించింది. ఆ ఎన్నికల్లో బిహార్‌లోని మొత్తం 243 అసెంబ్లీ సీట్లకుగానూ 115 స్థానాల్లో జేడీయూ పోటీ చేయగా, 43 స్థానాల్లో గెలిచింది. 110 స్థానాల్లో పోటీచేసిన బీజేపీ 74 స్థానాల్లో గెలిచింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన ఐదు స్థానాల్లోనూ ఎల్‌జేపీ గెలిచింది. 6 శాతానికి పైగా ఓట్లను సాధించింది. అందుకే ఇటీవలే సీట్ల పంపకాల చర్చల సందర్భంగా తన పార్టీకి 40 అసెంబ్లీ సీట్లను చిరాగ్ పాశ్వాన్ డిమాండ్ చేసినట్లు సమాచారం. అయితే 25 సీట్లే ఇవ్వగలమని బీజేపీ పెద్దలు ఆయనకు చెప్పారట. అయినా ఊరుకోకుండా సీట్ల కోసం చిరాగ్ పాశ్వాన్ బేరసారాలు కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది.

### సీఎం రేసులో ఉన్నారా?

ఈసారి జరిగే బిహార్ అసెంబ్లీ పోల్స్‌ను ఎల్‌జేపీ అధినేత, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. ఇక నుంచి రాష్ట్ర రాజకీయాలపైనే తన ఫోకస్ ఉంటుందని ఆయన పలుమార్లు ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల్లోనూ పోటీ చేయాలని భావిస్తున్నట్లు వెల్లడించారు. 'బిహార్ ఫస్ట్, బిహారీ ఫస్ట్' అంటూ చిరాగ్ పాశ్వాన్ ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలతో మమేకం అయ్యారు. 'చిరాగ్ కా చౌపల్' వంటి కార్యక్రమాలతో బిహార్‌లో తానూ బలమైన రాజకీయ శక్తినే అనే సందేశాన్ని రాజకీయ వర్గాల్లోకి పంపారు. ప్రస్తుతం కేంద్రంలో, బిహార్‌లో అధికారంలో ఉన్న ఎన్‌డీఏ కూటమిలో జేడీయూ అధినేత, బిహార్ సీఎం నీతీశ్ కుమార్ చక్రం తిప్పుతున్నారు. అటువంటి నీతీశ్ పాలనా విధానాలపైనా బహిరంగ విమర్శలు చేసిన నైజం చిరాగ్ పాశ్వాన్ సొంతం. బిహార్‌లో శాంతిభద్రతల నిర్వహణలో నీతీశ్ సర్కారు విఫలమైందని ఇటీవలే ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ పరిణామంతో ఎన్‌డీఏ కూటమిలోని ఎల్‌జేపీ మిత్రపక్షాలు బీజేపీ, జేడీయూ, హిందుస్తానీ అవామ్ మోర్చా అసౌకర్యానికి గురయ్యాయి. బీజేపీకి నీతీశ్ కుమార్ ఎంత ముఖ్యమో, చిరాగ్ పాశ్వాన్ అంతే ముఖ్యం. అందుకే చిరాగ్ విమర్శలపై అప్పట్లో బీజేపీ ఆచితూచి స్పందించింది. చిరాగ్ పాశ్వాన్ ఎన్నడూ సీఎం పదవి కావాలనే కోరికను బహిరంగంగా వ్యక్తం చేయలేదు. గత కొన్ని నెలల రాజకీయ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తే, భవిష్యత్తులో సీఎం పదవి రేసులో ఉండాలనే లక్ష్యం చిరాగ్‌కు ఉన్నట్టుగా కనిపిస్తోందని పరిశీలకులు చెబుతున్నారు.

### బీజేపీకి చిరాగ్ అవసరం ఎందుకు?

బిహార్‌లోని 243 అసెంబ్లీ సీట్లలో సింహభాగాన్ని దక్కించుకోవాలనే వ్యూహంతో బీజేపీ, జేడీయూ ఉన్నాయి. ఇతర పార్టీలకు బలంగా ఉన్న స్థానాలను మాత్రమే కేటాయించాలని యోచిస్తున్నాయి. చిరాగ్ మాత్రం చివరి నిమిషం దాకా ప్రయత్నించి, సీట్ల పంపకాల విషయంలో తన పంతాన్ని నెగ్గించుకోవాలని భావిస్తున్నారు. లేదంటే 2020 అసెంబ్లీ పోల్స్ తరహాలో ఒంటరి పోరుకు దిగుతాననే సంకేతాలను బీజేపీ, జేడీయూ పెద్దలకు పంపుతున్నారు. ఈనేపథ్యంలో జేడీయూ అధినేత, సీఎం నీతీశ్‌ను నొప్పించకుండా, చిరాగ్‌ను మెప్పించేందుకు బీజేపీ పెద్దలు పెద్ద మేధోమథనమే చేస్తున్నారు. బీజేపీకి చిరాగ్ పాశ్వాన్ సహకారం చాలా అవసరం. ఎందుకంటే రాష్ట్ర జనాభాలో 6 శాతమున్న ప్రభావవంతమైన దళిత సమాజమైన పాశ్వాన్ల మద్దతు ఎల్‌జేపీకే ఉంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ ఈవిషయం నిరూపితమైంది.

బిహార్ ఎన్‌డీఏ కూటమిలో అసెంబ్లీ సీట్ల సర్దుబాటుపై ఉత్కంఠ నెలకొంది. సీఎం నీతీశ్ కుమార్ ప్రస్తుతం కేంద్ర సర్కారులో కింగ్ మేకర్‌గా ఉన్నారు. అందుకే ఆయన పార్టీ జేడీయూకు సీట్ల పంపకాల్లో పెద్దపీట వేయాల్సిన పరిస్థితి నెలకొంది. మరోవైపు చిరాగ్ పాశ్వాన్ కూడా సీట్ల కోసం బీజేపీ పెద్దలపై ఒత్తిడిని పెంచుతున్నారు. చివరకు ఏం జరుగుతుంది? ఎన్‌డీఏ కూటమిలోని ఏ పార్టీకి ఎన్ని సీట్లు దక్కుతాయి? అనేది తెలియాలంటే ఇంకొన్ని వారాలు వేచిచూడాల్సిందే.

## శాంతియుతంగా గణేష్ నిమజ్జనం నిర్వహించాలి.

**టీ మీడియా, ఆగస్టు 4, ఓదెల:** ఓదెల మండలంలో గణేష్ నిమజ్జనాలు భక్తిశ్రద్ధలతో, మత సామరస్యంతో శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని తహసీల్దార్ ధీరజ్ కుమార్, పోత్కపల్లి ఎస్సై రమేష్ సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం గణేష్ ఉత్సవ కమిటీలతో వారు సమావేశం నిర్వహించారు. నిమజ్జనం సమయంలో పోలీసుల సూచనలకు అనుగుణంగా నిర్వాహకులు ఉత్సాహ కమిటీ సభ్యులు మెలగాలని సూచించారు.




## సన్ షైన్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**ఉన్నత శిబిరాలను అందుకోవాలి :ఎంఈఓ మహేష్**


టీ మీడియా , సెప్టెంబర్ 4,పెద్దపల్లి బ్యూరో:కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలోని సన్ షైన్ పాఠశాలలో ముందస్తుగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలు పోషిస్తూ తరగతి గదుల్లోకి వెళ్లి పాఠాలు చెప్పి తమ ప్రత్యేకతను చూపించారు. చిన్నారులు సంతోషంతో, ఉత్సాహంతో కార్యక్రమాలలో పాల్గొని పాఠశాల ఆవరణను సందడిమయం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మండల విద్యాశాఖ అధికారి మహేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ "ఉపాధ్యాయులు చెప్పే మాటలు, పాఠాలను శ్రద్ధగా విని, వాటిని జీవితంలో ఆచరించాలనీ కోరారు. విద్య అనే వెలుగుతోనే మన భవిష్యత్తు ప్రకాశిస్తుంది అని తెలిపారు. పరిశుభ్రత, క్రమశిక్షణ, కృషి ప్రతి విద్యార్థిలో ఉండాలి. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం పాటిస్తేనే మీరు మంచి పౌరులుగా ఎదగగలరు" అని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ మరియు ఉపాధ్యాయుల బృందం కలిసి ఎంఈఓ మహేష్ ను సన్మానించి అభినందనలు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ మాట్లాడుతూ "ప్రతి విద్యార్థి భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకం అని అన్నారు. వారు ప్రతిరోజూ ఎంతో శ్రమిస్తూ తమ జీవితంలోని అమూల్యమైన సమయాన్ని విద్యార్థుల కోసం ఇస్తున్నారు అని తెలిపారు. ఉపాధ్యాయుల పాఠాలు శ్రద్ధగా విని, సమయాన్ని వృథా చేయకుండా కష్టపడి చదివితేనే మీరు ఉన్నత శిఖరాలకు చేరుకోగలరు అని తెలిపారు. ముఖ్యంగా ప్రతి విద్యార్థి ఉపాధ్యాయుల కృషిని గుర్తించాలి" అని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా పిల్లలందరూ తమ ఒక్క తరగతి క్లాస్ టీచర్ ను సన్మానించారు. ఈ వేడుకలో కరస్పాండెంట్ సయ్యద్ నసీర్, ఉపాధ్యాయులు నిహారిక, మమత, అంజుమ్, జెస్సి, సుప్రియ, సుమలత, అభిలాష, మహాలక్ష్మి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.






## నేతకానీ సంఘం ఆధ్వర్యంలో గణేష్ పూజ

**టి మీడియా,సెప్టెంబర్ 4,ఎండపల్లి:** అంబారిపేట గ్రామంలో నేతకాని సంఘం ఆధ్వర్యంలో కుటుంబ సమేతంగా గణనాధుడికి ఉండ్రాళ్ళ పూజ నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో పూజ నిర్వహించి అనంతరం తీర్థ ప్రసాదలు స్వీకరించారు. ఈ కార్యక్రమములో నేతకాని సంఘం సభ్యులు మరియు మహిళలు, సంఘం పెద్దలు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.



## గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై సమావేశం

**-పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

**టీ మీడియా,సెప్టెంబర్ 4,రామగుండం ప్రతినిధి:** రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అధ్యక్షతన గురువారం శాసనసభ్యుల కార్యాలయంలో రామగుండం నియోజకవర్గ గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో స్థానిక పోలీస్ అధికారులు,అగ్నిమాపక శాఖఅధికారులు, మున్సిపల్ అధికారులు,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. రాబోయే గణేష్ నిమజ్జన కార్యక్రమం శాంతియుతంగా,సురక్షితంగా, ఎటువంటి ఆటంకాలు లేకుండా పూర్తి కావడానికి అన్ని విభాగాల సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సూచించారు.అంతే కాకుండా నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన రోడ్డు సౌకర్యాలు,ట్రాఫిక్ నియంత్రణ,లైటింగ్,తాగునీరు, వైద్య సదుపాయాలు,అగ్నిమాపక వాహనాలు,శానిటేషన్, భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.గణేష్ నిమజ్జన సమయంలో ట్రాఫిక్ నియంత్రణకు తగిన బందోబస్తు కల్పించాలని,బహిరంగ ప్రదేశాలలో శుభ్రత,భద్రత చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే అన్నారు.భక్తులు ఆనందంగా,ప్రశాంతంగా ఉత్సవాన్ని పూర్తి చేసుకునేలా ప్రతి చిన్న విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు,అధికారులతో కలిసి సమన్వయం చేసుకుంటూ ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు.



## రజకుడి షెడ్డు కూల్చివేత..

**-అధికారులపై మండిపడుతున్న స్థానికులు**

**టి మీడియా,సెప్టెంబర్ 4, కాసిపేట:** సింగరేణి మందమర్రి ఏరియాలోని సోమగూడెం భరత్ కాలనీ చౌరస్తాలో రజకుడిపై సింగరేణి ఎస్అండ్ పీసీ సిబ్బంది తమ ప్రతాపాన్ని చూపించారు. కంచర్ల రాజమల్లు అనే వ్యక్తి కుల వృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్నాడు. అతడికి సోమగూడెం చౌరస్తాలో తడకలతో నిర్మించిన షెడ్డు ఉండగా.. ఇటీవలే దానిని రేకులతో తాత్కాలిక షెడ్డుగా నిర్మించే పనులు చేపట్టాడు. అయితే.. సింగరేణి ఎస్ అండ్ పీసీ సిబ్బంది వచ్చి ఇక్కడ నిర్మాణం చేపట్టవద్దంటూ రాజమల్లు షెడ్డును ధ్వంసం చేశారు.కుల వృత్తినే నమ్ముకొని జీవనం సాగిస్తున్నానని. నా పొట్ట కొట్టవద్ద'ని వేడుకున్నా సిబ్బంది కనికరించలేదు. దాంతో.. బాధితుడు తనకు న్యాయం చేయాలని కోరుతున్నాడు. పేదవాడైనా అతడిపై ప్రతాపం చూపించిన అధికారులు.. చుట్టు పక్కల అక్రమంగా పెద్ద కట్టడాలు కట్టినా మౌనంగా ఉండడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 30 ఏళ్ల నుంచి ఆ చిన్నపాటి లాండ్రీ షాప్‌పైనే ఆధారపడి జీవిస్తున్న రాజమల్లు షెడ్డును కూల్చివేయడాన్ని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు, ఉపాధ్యక్షులు చందర్ ఖండించారు. సింగరేణి యాజమాన్యం వైఖరిని తప్పుపట్టిన ఆయన రాజమల్లుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రజకులంతా ఆందోళన బాట పడుతామని ఆయన హెచ్చరించారు.






## వికలాంగులకు అన్నదానం, పండ్లు పంపిణి

**టీ మీడియా,సెప్టెంబర్ 4,రామగుండం ప్రతినిధి:**
గోదావరిఖని మనోచైతన్య వికలాంగులకు పుట్టినరోజు సందర్భంగా గురువారం అన్నదానం,పండ్లు పంపిణి చేశారు.నడిపల్లి రాజేశ్వర్ రావు,నడిపల్లి రాజకుమారి వారి మనమడు నడిపల్లి ఇజంషు,మొదటి సవత్సరం పుట్టిన రోజు వేడుకలు మనోచైతన్య మానస వికలాంగులకు పండ్లు,తీపి అన్నదాన కార్యక్రమము చేయడము జరిగినది.ఈ కార్యక్రమం లో నడిపల్లి ఇజంషు,తల్లి తండ్రులు నడిపల్లి క్రాంతి కుమార్,సామ్య,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు తెలియకుండానే రుణాలు

**- సహకార బ్యాంకుల్లో భారీ అవకతవకలు**

**-డీసీసీబీ, పీఏసీఎస్‌లలో భారీ దోపిడీ**



**టి మీడియా, సెప్టెంబర్ 4, అమరావతి బ్యూరో :** వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో పంట రుణం తీసుకుంటే ఏడాదిలోగా చెల్లించాలి. ఒక్క రోజు ఆలస్యమైనా అపరాధ రుసుము పేరుతో 13 శాతం వడ్డీ వసూలు చేస్తున్నారు. కానీ రాష్ట్ర వ్యాప్తంగా వందలాది సహకార సంఘాలు, జిల్లా సహకార బ్యాంకుల్లో వైఎస్సార్సీపీ హయాంలో ఆ పార్టీ నేతలు కోట్ల రూపాయలు తీసుకున్నా వసూలు మాటేలేదు. ఐదేళ్లపాటు ఆ పార్టీ నేతలు సొసైటీ నిధులు 6 వేల కోట్ల రూపాయలకుపైగానే దోచుకున్నా ఇప్పటికీ చర్యలు లేవు.వైఎస్సార్సీపీ హయాంలో ఆ పార్టీ నేతలు ప్రాథమిక సహకార సంఘాల్ని ఐదేళ్లు సొంత బీరువాల్లా వాడేసుకున్నారు. రైతుల పేర్లతో పెద్దఎత్తున రుణాలు తీసుకుని స్వాహా చేసేశారు. పాలవెల్లువ, చేదోడు పథకాల కింద దోచేశారు. మొత్తం అక్రమాల లెక్క తీస్తే 6 వేల కోట్ల రూపాయలకుపైనే కొల్లగొట్టారు. సహకార బ్యాంకులు, పరపతి సంఘాల్లో ఉద్యోగాలూ ఒక్కోటి 10 లక్షల రూపాయల నుంచి 15 లక్షల రూపాయలకు అమ్ముకున్నారు.11 ఉమ్మడి జిల్లాల పరిధిలోని డీసీసీబీల్లో: ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోనే వైఎస్సార్సీపీ నేతల అనుచరులు 40 మంది తాత్కాలిక ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదిదాటినా అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యల్లేవు. సమగ్ర విచారణ చేయిస్తేనే వైఎస్సార్సీపీ హయాంలో కోట్లు రూపాయలు స్వాహా చేసిందెవరో బయటపడుతుంది. రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాల పరిధిలోని డీసీసీబీల్లో జరిగిన 200 కోట్ల రూపాయల అక్రమాలపై విచారణ కొనసాగుతోంది.విజయనగరం, ఏలూరు, కాకినాడ, గుంటూరు డీసీసీబీల్లో అవకతవకలు ఎక్కువగా ఉన్నాయి. 213 ప్రాథమిక సహకార పరపతి సంఘాల పరిధిలో 188 కోట్ల రూపాయల అక్రమాలపైనా విచారణ చేస్తున్నారు. వీటిలో గుంటూరు, నెల్లూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో అధిక సంఘాలున్నాయి. వాస్తవానికి డీసీసీబీ, సహకార పరపతి సంఘాలకు సంబంధించి దోపిడీ ఇంతకు పదింతలు ఉంటుంది. వైఎస్సార్సీపీ హయాంలో సహకారశాఖ మంత్రిగా ఉన్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి కొన్ని సంఘాల్లో విచారణను అడ్డుకున్నారు. పలుకుబడి ఉన్న నేతలు కావడంతో వారిపై గత ప్రభుత్వంలో ఈగ వాలలేదు. ఇప్పుడూ అదే పరిస్థితి.కాకినాడ జిల్లా పరిధిలో 298 పిఎ సిఎస్ లలో 200 కోట్ల రూపాయలకుపైగా అక్రమాలు జరిగాయి. కిర్లంపూడి సొసైటీలో 104 కోట్లు రూపాయలు పక్కదారి పట్టాయి. గండేపల్లి పిఎ సిఎస్ లో 9,300 మంది రైతులకు తెలియకుండానే వారి పేర్లతో రుణాలు తీసేసుకున్నారు. ఏలేశ్వరంలో 62 కోట్ల రూపాయల అవినీతి జరిగింది. విశాఖపట్నం జిల్లాలోని జానకిరామపురం, చెట్టుపల్లి సొసైటీల్లో వైఎస్సార్సీపీ హయాంలో ఆ పార్టీ నేతలు బంధుమిత్రుల పేర్లతో రుణాలు తీసుకున్నారు.ప్రకాశం జిల్లా పల్లామల్లి సహకార సంఘంలో కోటికి పైగా నిధులు పక్కదారి పట్టాయి. కారుమంచి సొసైటీలో ఏడేళ్లపాటు ఆడిట్ ఊసే లేదు. 230 మందికి రుణాలిస్తే అందులో 70 మందే కనిపిస్తున్నారు. అధిక శాతం బోగస్ రుణాలే. నోటీసులిచ్చినా రాజకీయ ఒత్తిడితో చర్యలు నిలిచిపోయాయి.గుంటూరు జిల్లాలో పొదుపు సంఘాల పేరుతో వేయి కోట్ల రూపాయల రుణాల్ని వైఎస్సార్సీపీ నేతలు దోచేశారు. రిజిస్ట్రేషన్ లేని సంఘాలకు కూడా రుణాలిచ్చేశారు. 48 సంఘాలు డబుల్ ఎంట్రీగా ఉన్నట్లు గుర్తించారు. ఒక సంఘంలో ప్రెసిడెంట్, మరో సంఘంలో సభ్యుడిగా ఇలా ఒక్కొక్కరు రెండు, మూడు సంఘాల్లో నమోదయ్యారు. మొత్తంగా సహకార బ్యాంకును కొల్లగొట్టారు. నల్లపాడు డీసీసీబీ శాఖలోనూ రూ.6 కోట్లకు పైగా దోచేశారు. ఒక్క వినుకొండ నియోజకవర్గంలోనే అవినీతి 125 కోట్ల రూపాయలకు పైగా ఉంటుందని అంచనా.వీటన్నింటిపై పొదుపు సంఘాల మహిళలే ఫిర్యాదు చేస్తున్నారు. ప్రకాశం జిల్లాలో 2019 నుంచి 2024 మధ్య చేదోడు, పాలవెల్లువ పథకాలతో జిల్లా సహకార బ్యాంకులో భారీ ఎత్తున దోచేశారు. అనర్హుల పేర్లతో రుణాలు మంజూరు చేయించి స్వాహా చేశారు. కడప జిల్లాలో వైఎస్సార్సీపీ నేత జడ్పీ ఉన్నత పాఠశాల భూమిని భార్య పేరుతో రాయించుకుని, డీసీసీబీలో రుణం తీసుకున్నారు. చిత్తూరు జిల్లాలో వి.కోటకు చెందిన వైఎస్సార్సీపీ నేత కుటుంబసభ్యులు ఏకంగా కోటి 62 లక్షల రూపాయలు పంట రుణం తీసుకున్నారు. ఉద్యోగులకే భవన నిర్మాణ కాంట్రాక్టులు ఇచ్చారు.

## దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో వందశాతం విద్యుద్దీకరణ

**- జీఎం సంజయ్‌కుమార్ శ్రీవాత్సవ**

**టి మీడియా, సెప్టెంబర్ 4,హైదరాబాద్:** దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో విద్యుద్దీకరణ పనులు వందశాతం పూర్తి చేశామని జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ తెలిపారు. బుధవారం నిర్వహించిన జోనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో కాజీపేట-బల్లార్షా, కాజీపేట-విజయవాడ, విజయవాడ-గూడూరు ట్రిప్లింగ్ ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తామన్నారు. రైల్వే ప్రయాణికుల భద్రత చర్యల్లో భాగంగా 78 స్టేషన్‌లలో సీసీటీవీలను ఏర్పాటు చేశామని వివరించారు. మరో 453 స్టేషన్‌లకు ప్రతిపాదనలు రూపొందించినట్టు తెలిపారు. అమృత్‌భారత్ స్టేషన్‌లో భాగంగా 119 స్టేషన్లలో పునరాభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నట్టు వివరించారు. రైల్వే స్టేషన్‌లలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని, కొత్త రైళ్లను ప్రవేశపెట్టడానికి ప్రతిపాదనలు రూపొందించాలని పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, డీకే అరుణ రైల్వే అధికారులకు సూచించారు..

# టీటీడీ వెబ్‌సైట్‌లో మార్పులు

- శ్రీవారి సేవకుల శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం
- సేవకు వచ్చే వాలంటీర్లకు శిక్షణ



**టి మీడియా, సెప్టెంబర్ 4, తిరుమల:** శ్రీవారి స్వచ్ఛంద సేవల్లో పలు మార్పులకు టీటీడీ శ్రీకారం చుట్టింది. ఇందుకోసం టీటీడీ వెబ్‌సైట్లో నూతన మాడ్యూల్‌ను ప్రారంభించింది. ఇందులో భాగంగా తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి సేవకు వచ్చే వాలంటీర్లకు శిక్షణ ఇచ్చేందుకు అర్హులైన శ్రీవారి సేవకులు దరఖాస్తు చేసుకోవాలని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు కోరారు. టీటీడీ వెబ్‌సైట్‌లో సేవకు సంబంధించిన నూతన మాడ్యూల్‌ను ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరితో కలిసి ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బీఆర్ నాయుడు మాట్లాడుతూ, శ్రీవారి సేవలో సంస్కరణలు చేపట్టామన్నారు. 'సేవకులకు ఐఐఎం అహ్మదాబాద్, రాష్ట్ర ప్రభుత్వ డైరెక్టర్ ఆఫ్ ప్లానింగ్ ఆధ్వర్యంలో శిక్షణ అందిస్తాం. ప్రొఫెషనల్స్, ఎన్ఆర్ఐలూ సేవలో పాల్గొనేందుకు త్వరలో ప్రణాళికలు సిద్ధం చేస్తాం' అని వివరించారు. తిరుమలలో ఇటీవల బిగ్, జనతా క్యాంటీన్ల టెండర్లను గతంలో ఎన్నడూ లేనివిధంగా పారదర్శకంగా నిర్వహించినట్లు ఈవో జె.శ్యామలరావు తెలిపారు. ఈ ప్రక్రియను వీడియో తీశామన్నారు. రోజుకు సరాసరి నాలుగు లక్షలకుపైగా లడ్డూలను తయారు చేస్తుంటే అంతే స్థాయిలో విక్రయాలు జరుగుతున్నాయని అదనపు ఈవో వెంకయ్యచౌదరి తెలిపారు.

**భక్తులు అప్రమత్తంగా ఉండాలి**

వేంకటేశ్వరస్వామి భక్తులను మోసగిస్తే కఠిన చర్యలు తప్పవని టీటీడీ బుధవారం ఓ ప్రకటనలో హెచ్చరించింది. వారం రోజుల క్రితం ఊర్వశి అనే భక్తురాలు నకిలీ వెబ్‌సైట్‌లో వసతి కోసం వెతికి మోసపోయానని ఫిర్యాదు చేశారు. ఆమె గూగుల్ ద్వారా వసతి కోసం వెతికారు. ఈ క్రమంలో శ్రీనివాసం రెస్ట్ హౌసెస్ అనే వెబ్‌సైట్‌లో ఉన్న మొబైల్ నంబర్ 80621 80322ను సంప్రదించగా, అభిమన్యు అనే వ్యక్తి తాను వసతి గృహంలో రిసెప్షనిస్టునని పరిచయం చేసుకున్నారు. వసతి కల్పిస్తానని కొంత మొత్తాన్ని వసూలు చేశారు. అనంతరం నిందితుడు ఆమె ఫోన్‌కాల్స్, వాట్సప్ సందేశాలకు స్పందించలేదు. మోసపోయానని గ్రహించిన భక్తురాలు 1930 సైబర్ క్రైం హెల్ప్‌లైన్ ద్వారా, పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇటీవల టీటీడీ సేవల పేరుతో నకిలీ వెబ్‌సైట్ల ద్వారా భక్తులను మోసం చేస్తున్న ఘటనలు అధికమయ్యాయి. భక్తులు అప్రమత్తంగా ఉండాలని టీటీడీ సూచించింది.

**ప్రొఫెషనల్‌గా శ్రీవారి సేవ**

అయితే గతేడాది బ్రహ్మోత్సవాల సమయంలో సీఎం చంద్రబాబు సత్యసాయి, ఈశా ఫౌండేషన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్‌లలోని సేవా విధానాల్లో మాదిరిగా టీటీడీలోనూ మార్పులు చేసే అంశంపై సాధ్యాసాధ్యాలను పరిశీలించి నాణ్యతను పెంచాలని సూచించారు. దీంతో టీటీడీ అధికారులతో కూడిన రెండు బృందాలు ఆయా ప్రాంతాలకెళ్లి పరిశీలించాయి. ఈ మేరకు టీటీడీలోనూ గ్రూప్ సూపర్‌వైజర్లు, శ్రీవారి సేవా ట్రైనర్లు, ఎన్ఆర్ఐలు, ప్రొఫెషనల్స్‌తో స్వచ్ఛందంగా సేవలు అందించాలని నిర్ణయించారు. ఇందుకోసం టీటీడీ వెబ్‌సైట్లో నూతన మాడ్యూల్‌ను ప్రారంభించింది. అలా శ్రీవారి సేవ ప్రొఫెషనల్‌గా రూపాంతరం చెందనుంది. శ్రీవారి సేవకు సంబంధించి ప్రతి నెలా మూడు నెలల కోటాను టీటీడీ వెబ్‌సైట్‌లో విడుదల చేస్తారు.

**సైనికులుగా శ్రీవారి సేవకులు**

శ్రీవారి సేవలో ఎక్స్‌లెంట్ గ్రేడింగ్ పొందినవారి సేవలను రద్దీ సమయాలు, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి తదితర రోజుల్లో కూడా వినియోగించుకుంటారు. వీరు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోకపోయినా నేరుగా తిరుమలకు వచ్చి శ్రీవారి సేవలో పాల్గొనవచ్చు. 'నీ హైందవ సనాతన ధర్మ పర్యవేక్షణ' సైనికులుగా శ్రీవారి సేవకులను వినియోగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# శోభాయాత్రకు ఏర్పాట్లు

- 30 వేల మందితో బందోబస్తులి
- మార్గాన్ని పరిశీలించిన కమిషనర్లు, కలెక్టర్
- అమిత్ షా హాజరు



**టి మీడియా,సెప్టెంబర్ 4,హైదరాబాద్:** మహానిమజ్జనం ప్రశాంతంగా, ఇబ్బందులు లేకుండా జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్, పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. నిమజ్జన శోభాయాత్ర జరిగే మార్గాన్ని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌లతో కలిసి బుధవారం వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

అంతకుముందు బాలాపూర్ గణనాథుడిని వారు దర్శించుకున్నారు. ఉత్సవ సమితి ఛైర్మన్ నిరంజన్‌రెడ్డి, కమిటీ సభ్యులు వారికి స్వాగతం పలికారు. బాలాపూర్ నుంచి మొదలయ్యే శోభాయాత్ర చార్మినార్ సర్కిల్, మొజంజాహి మార్కెట్, తెలుగు తల్లి వంతెన మీదుగా ప్రధాన నిమజ్జన కేంద్రమైన హుస్సేన్ సాగర్‌కు చేరుకోనుంది. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిస్థితులు చేయాల్సిన ఏర్పాట్లు, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ మళ్లింపు, భద్రతా చర్యలపై అధికారులు చర్చించారు. నిమజ్జన పర్వం ప్రశాంతంగా జరిగేలా భారీ స్థాయిలో భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని సీవీ ఆనంద్ తెలిపారు. 30 వేల మంది పోలీసులు బందోబస్తులో ఉంటారని పేర్కొన్నారు. కాగా, సెప్టెంబరు 2వ తేదీ వరకు గ్రేటర్ పరిధిలో 1,21,905 విగ్రహాల నిమజ్జనం జరిగిందని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో జీహెచ్ఎంసీ పేర్కొంది. అత్యధికంగా కూకట్‌పల్లి జోన్‌లో 41 వేలకుపైగా, శేరిలింగంపల్లిలో 21 వేలకుపైగా విగ్రహాల నిమజ్జనం జరిగింది. అత్యల్పంగా చార్మినార్‌లో 6,254 విగ్రహాలు గంగ ఒడికి చేరాయి.

**నిమజ్జనానికి ఆర్టీఏ వాహనాలు**

మహా నిమజ్జనం నేపథ్యంలో రవాణా శాఖ వాహనాలను అందుబాటులోకి తీసుకు వచ్చింది. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సిఫారసు మేరకు స్థానిక రవాణా శాఖ కార్యాలయాల్లో నిర్వాహకులకు వాహనాలు సమకూరుస్తారు. నేరుగా ఆర్టీఏ అధికారులకు దరఖాస్తు చేసుకున్నా అందుబాటులో ఉన్న వాహనాలను పంపుతామని ఓ అధికారి తెలిపారు. ఇప్పటి వరకు 1500లకుపైగా అభ్యర్థనలు వచ్చాయని తెలిపారు. ట్రయిలర్/టస్కర్ల అద్దె రూ.33 వేలు కాగా.. హెచ్‌జీవీ, ఎంజీవీ, ఎల్‌జీవీ వాహనాలకు రూ.1000 నుంచి రూ.4500గా నిర్ణయించారు. ఇంధనం, డ్రైవర్, క్లీనర్ల బత్తా అదనంగా చెల్లించాల్సి ఉంటుంది.

**ప్రభుత్వ శాఖల సమీక్ష**

భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో బుధవారం రాత్రి ప్రభుత్వ శాఖల అధికారులతో సీపీలు సమీక్ష నిర్వహించారు. సమావేశంలో భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావినూతల శశిధర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం సామూహిక వినాయక నిమజ్జనోత్సవానికి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రానున్నారని తెలిపారు. రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు మాట్లాడుతూ గతేడాది 13,250 విగ్రహాల నిమజ్జనం జరగగా ఈ సంవత్సరం ఇప్పటికే 11,700 జరిగాయని తెలిపారు. సామూహిక వినాయక నిమజ్జనోత్సవాన్ని శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి సూచించారు.



# బ్రెడ్ నుంచి ఫోన్ల దాక..

**-ధరలు తగ్గనున్న వస్తువులు**

**-సామాన్యులకు బిగ్ రిలీఫ్**

**టి మీడియా, సెప్టెంబర్ 4, ఢిల్లీ బ్యూరో :** జీఎస్టీ కౌన్సిల్ సమావేశం ఒక చారిత్రాత్మక నిర్ణయంతో ముగిసింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పన్ను వ్యవస్థను సరళీకృతం చేసేందుకు కీలక సంస్కరణలు చేపట్టారు. ప్రస్తుతం ఉన్న 12శాతం, 28శాం జీఎస్టీ స్లాబ్‌లను పూర్తిగా రద్దు చేశారు. ఈ కొత్త పన్ను విధానం సెప్టెంబర్ 22 నుండి అమల్లోకి రానుంది. ఇప్పుడు దేశంలో 5శాతం, 18శాతం జీఎస్టీ స్లాబ్‌లు మాత్రమే ఉంటాయి. దీంతో పాటు కొన్ని ప్రత్యేక వస్తువులపై అదనపు శ్లాబ్‌ను కూడా అమలు చేస్తారు. సాధారణ ప్రజలు వినియోగించే నిత్యావసర వస్తువులపై కేవలం 5శాతం మాత్రమే జీఎస్టీ విధించనున్నారు. ఈ నిర్ణయం ప్రజలకు ఆర్థికంగా పెద్ద ఊరటనిస్తుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో చెప్పిన నెక్స్ట్ జనరేషన్ సంస్కరణలకు ఇది తొలి అడుగు అని ఆమె అభివర్ణించారు.

ఏవి చౌకగా మారాయి : నిత్యావసరాలు: పనీర్, బ్రెడ్, వెన్న, నెయ్యి వంటి వాటిపై జీఎస్టీ రేటు 12శాతం నుండి 5శాతానికి తగ్గింది. అల్ట్రా హై టెంపరేచర్ పాలు, చెనా వంటి వాటిపై జీఎస్టీ ఉండదు.

ఆహార పదార్థాలు :పాస్తా, నూడుల్స్, కార్న్‌ఫ్లేక్స్, బిస్కెట్లు, కేకులు, స్వీట్లు వంటి ప్యాకేజ్డ్ ఆహార పదార్థాలపై పన్ను 12% నుండి 5%కి తగ్గించారు.

డ్రై ఫ్రూట్స్ : బాదం, జీడిపప్పు, పిస్తా, ఖర్జూరం వంటి వాటిపై జీఎస్టీ రేటు 12శాతం నుండి 5శాతానికి తగ్గింది.

**వైద్యం - ఆరోగ్య సంరక్షణ**

33 రకాల మందులు, ఆరోగ్య పరికరాలు, కళ్లద్దాలు, దృష్టి సంబంధిత పరికరాలపై జీఎస్టీ గణనీయంగా తగ్గించారు. ఆరోగ్య బీమా, జీవిత బీమా పాలసీలపై జీఎస్టీ పూర్తిగా రద్దు చేయడం ఒక పెద్ద ఉపశమనం. ట్రాక్టర్లు, బట్టలు, బూట్లు, మరియు పాలరాయి వంటి వాటిపై కూడా పన్ను రేట్లు తగ్గించారు. సెల్‌ఫోన్లపై జీఎస్టీని 28శాతం నుంచి 5శాతానికి తగ్గించారు. ఫ్యాన్లు, కంప్యూటర్స్, ల్యాప్‌టాప్స్‌పై జీఎస్టీని 5శాతానికి తగ్గించారు. సిమెంట్‌పై పన్ను 28శాతం నుండి 18శాతంకి తగ్గించారు. టీవీలు , వాషింగ్ మెషీన్లు, ఏసీలపై గతంలో ఉన్న 28శాతం నుండి 18శాతానకి పన్ను తగ్గించారు. చాలా ఎరువులపై జీఎస్టీని 5శాతానికి తగ్గించారు.

**ఏవి ఖరీదయ్యాయి?**

లగ్జరీ కార్లపై 40శాతం జీఎస్టీ విధించనున్నారు. 350 సీసీ కంటే ఎక్కువ ఇంజిన్ ఉన్న బైక్‌లు, ఇతర లగ్జరీ వస్తువులపై ప్రత్యేక, అధిక స్లాబ్ వర్తిస్తుంది. కార్బొనేటెడ్ కూల్ డ్రింక్స్, జ్యూస్‌లపై 40శాతం జీఎస్టీ విధించనున్నారు. పొగాకు, జర్దా, పాన్ మసాలా, ఫ్లేవర్ ఉన్న ప్యాకేజ్డ్ పానీయాలపై 40శాత పన్ను రేటు విధిపెరగనుంది. ఈ సంస్కరణల ద్వారా ప్రభుత్వం పన్ను వ్యవస్థను సరళీకృతం చేసి, సామాన్యులకు ఉపశమనం కల్పించే ప్రయత్నం చేసింది. ఈ కొత్త మార్పుల వల్ల మార్కెట్‌లో ధరల తగ్గుదల ఉంటుందని భావిస్తున్నారు.




# హొటళ్లలో బీర్ల తయారీ, అమ్మకాలు

- తాగుతూ తినేయొచ్చు
- హొటల్, రెస్టారెంట్లలోనూ బీర్ల విక్రయాలు





**టి మీడియా, సెప్టెంబర్ 4, హైదరాబాద్ బ్యూరో :** ఇక నుంచి హొటల్? లేదా రెస్టారెంట్ల?లోనూ బీర్లు అమ్మవచ్చు. అందుకు వారు అక్కడికక్కడే తయారు చేసి, విక్రయించేందుకు తెలంగాణ ఆబ్కారీ శాఖ లైసెన్స్?లు జారీ చేయనుంది. తెలంగాణలోని మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో మైక్రో బ్రూవరీ యూనిట్ల ఏర్పాటుకు ఔత్సాహికుల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను బుధవారం ప్రారంభించింది. ఈ నెల 25లోగా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మాత్రమే మైక్రో బ్రూవరీల నిర్వహణకు అవకాశముంది. 18 మైక్రో బ్రూవరీలు ఉన్నాయి. వీటిని మున్సిపల్ కార్పొరేషన్లకు విస్తరించేందుకు ఆబ్కారీ శాఖ తాజా నోటిఫికేషన్ జారీ చేసింది. దరఖాస్తుదారులు రూ.లక్ష తిరిగి చెల్లించలేని రుసుంతో కూడిన దరఖాస్తును సమర్పించాలి. హొటళ్లు, రెస్టారెంట్లు, 2బీ బార్లు, ఎలైట్ బార్లు, సీ1 క్లబ్, టీడీ1, టీడీ2 లాంటి ప్రాంగణాల్లో వీటిని ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించింది. అయితే కనీసం 1,000 చదరపు మీటర్ల విస్తీర్ణంతో కూడిన ప్రాంగణం కచ్చితంగా ఉండాలి. తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (టీసీయూఆర్) పరిధిలో బోడుప్పల్, జవహర్‌నగర్, పీర్జాదీగూడ, నిజాంపేట్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్లతో పాటు కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్, ఆదిలాబాద్, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్లలో ఔత్సాహికులు దరఖాస్తు చేసుకోవచ్చని ఆబ్కారీ శాఖ ప్రకటించింది. టీసీయూఆర్ పరిధిలోని వారు ఎక్సైజ్ కమిషనర్ కార్యాలయంలో, మిగిలిన కార్పొరేషన్లకు సంబంధించి ఆయా డిప్యూటీ కమిషనర్ కార్యాలయాల్లో దరఖాస్తులు అందజేయాలని పేర్కొంది. పూర్తి వివరాలకు %స్త్రఎశ్రీ.వశ్రీఖఅ-స్త్రుఖఞ.స్త్రశీజ.ఱఅ% వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించింది.

**దరఖాస్తు ధర రూ.లక్ష పెంపు**

తెలంగాణ రాష్ట్రంలో కొత్త మద్యం దుకాణాల ఏర్పాటుకు లైసెన్స్‌ల జారీకి నోటిఫికేషన్ ఇటీవలే విడుదలైంది. గతంలో రూ.2 లక్షలుగా ఉన్న దరఖాస్తు రుసుంను రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం రూ.3 లక్షలకు పెంచి నోటిఫికేషన్ జారీ చేసింది. మద్యం దుకాణాల కోసం పోటీతత్వాన్ని తగ్గించేందుకు ఈ ఫీజు పెంచినట్లు ఆబ్కారీ శాఖ అధికారులు తెలిపారు.

**ఈ సారి ఎస్సీ, ఎస్టీలకు కూడా రిజర్వేషన్ :** ఈ ఏడాది 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబరు 30 వరకు రెండేళ్ల పాటు ఇప్పుడు ఇవ్వనున్న లైసెన్స్‌లకు గడువు ఉండగా, ప్రస్తుతం కొనసాగుతున్న మద్యం దుకాణాల లైసెన్స్‌లు ఈ ఏడాది నవంబర్ చివర వరకు గడువు ఉంది. కొత్తగా లైసెన్స్‌లు దక్కించుకునే లైసెన్సీదారులు ఈ ఏడాది డిసెంబర్ నుంచి 2027 నవంబరు వరకు మద్యం దుకాణాలు కొనసాగించుకునేందుకు అవకాశముందని నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 2,620 మద్యం దుకాణాల్లో గతంలో 15 శాతం గౌడ కులస్థులకు రిజర్వేషన్లు కేటాయించారు. అయితే ఈసారి గౌడ్ రిజర్వేషన్లతో పాటు ఎస్సీలకు 10, ఎస్టీలకు 5 శాతం లెక్కన మద్యం దుకాణాల కేటాయింపులో ప్రభుత్వం రిజర్వేషన్లు కల్పిస్తూ నిర్ణయించింది. ఆరు స్లాబుల కింద లైసెన్స్ ఫీజు నిర్ణయంచింది.

**జీహెచ్ఎంసీలో టైమింగ్ వేరు :** హైదర్బాబాద్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు మద్యం దుకాణాలు నిర్వహించుకునేందుకు అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం, ఇతర ప్రాంతాల్లో ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు దుకాణాలు కొనసాగించేందుకు నిర్ణయించింది. నిర్దేశించిన సమయాల్లో మాత్రమే దుకాణాలను నడపాలని తెలిపింది.

# లింకేజీ విషయంలో కొత్త రూల్

- లోన్ -ఉద్యమ్ ఆధార్ ఉండాలని చెబుతున్న బ్యాంకర్లు
- మెప్మా సభ్యులకు భారంగా మారుతున్న నిబంధన

**టి మీడియా, సెప్టెంబర్ 4, హైదరాబాద్ బ్యూరో:** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) పరిధిలోని ఎస్?హెచ్?జీలకు(స్వయం సహాయక సంఘాలు)కు లింకేజీ విషయంలో బ్యాంకర్లు కొత్త మెలిక పెట్టాయి. లోన్? తీసుకునే ప్రతి మహిళ 'ఉద్యమ్ ఆధార్' తప్పనిసరిగా కలిగి ఉండాలని చెప్పడంతో వారంతా అయోమయానికి గురవుతున్నారు. ఇప్పటికిప్పుడు ఈ ప్రక్రియ అందరితో పూర్తి చేయాలంటే సాధ్యమేనా అన్న అనుమానాలు రేకెత్తుతున్నాయి. సాధారణంగా చిన్నతరహా పరిశ్రమలు స్థాపించేవారు తమ వ్యాపార కార్యకలాపాలను ప్రారంభించేందుకు 'ఉద్యమ్ ఆధార్'ను తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుందని బ్యాంకర్లు చెబుతుంటారు. అయితే దీన్ని ప్రభుత్వ లోన్?తో స్వయం ఉపాధి పొందే సంఘాలకూ వర్తింపజేస్తున్నారు. సంఘం తరఫున కనిష్ఠంగా రూ.లక్ష నుంచి అత్యధికంగా రూ.20లక్షల వరకు లోన్?లు తీసుకునే వారందరూ ఉద్యమ్ ఆధార్ పత్రాన్ని తీసుకోవాలని చెప్పడంతో వారంతా ఇబ్బందులు పడుతున్నారు.

**ఇబ్బందేంటి?**

ఉద్యమ్ ఆధార్ తీసుకోవాలంటే పాన్‌కార్డుతో పాటు, ఆధార్ కార్డు రెండూ ఉండాలి. పాన్, ఆధార్‌తో కచ్చితంగా అనుసంధానమై(లింక్?) ఉండాలి. లోన్? తీసుకునేవారు ఏదో ఒక వ్యాపారం నడుపుతున్నట్టుగా ట్రేడ్ లైసెన్స్ లాంటి డాక్యుమెంట్లను తీసుకోవాలి. ఇవన్నీ ఉంటేనే ఉద్యమ్ ఆధార్ పత్రాన్ని తీసుకునేందుకు అవకాశముంటుంది. ఉభయ జిల్లాల్లో చాలామందికి పాన్ ఉన్నప్పటికీ ఆధార్‌తో అనుసంధానం కాలేదు. ఇప్పటికిప్పుడుచేయించుకోవాలన్నా సుమారు 15 రోజులు పడుతుంది. రూ.1100 వరకు ఖర్చు చేయాల్సి రావొచ్చు. రెండు కార్డుల్లో పేర్లలో చిన్న తప్పున్నా మరిన్ని ఇబ్బందులు తప్పవు. ఇదంతా మెప్మా సభ్యులకు భారంగా, ఇబ్బందికరంగా మారుతుంది. దీంతో లోన్?లపై ఆసక్తి చూపేందుకు అవకాశం లేకుండా పోతుందన్న ఆవేదన వారిలో వ్యక్తమవుతోంది. రూ.205 కోట్లతో రుణాలు ఇవ్వాలని ఖమ్మం జిలాకు సంబంధించి ఈ ఆర్థిక సంవత్సరానికి గాను పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) పరిధిలో ఉన్నటువంటి 7640 సంఘాల్లో 1220 సంఘాలకు రూ.205.64 కోట్లతో లోన్?లు ఇవ్వాలని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ అధికారులు ప్రతిపాదనలు చేశారు. ఏడు దివ్యాంగ సంఘాలకు రూ.23లక్షలు, 10 వీధి వ్యాపారుల సంఘాలకు సంబంధించి రూ.28లక్షలు రుణాలను కేటాయించారు. నిర్దేశిత లక్ష్యాల మేరకు లోన్?లు తీసుకునే ప్రతి సభ్యులు ధ్రువీకరణ పత్రాన్ని కచ్చితంగా పొందాల్సి ఉంటుంది.

**ఆర్పీలకు ట్రైనింగ్ ఇచ్చాం**

ఒక్క ఖమ్మం జిల్లాలో చూసినట్టయితే పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ పరిధిలోని 70వేల మంది మహిళలు ఉద్యమ్ ఆధార్? కార్డును పొందాల్సి ఉంది. ఈ విషయమై సంబంధిత అధికారులను 'న్యూస్‌టుడే' సంప్రదించగా ఇప్పటికే నూతన విధానానికి సంబంధించి కొంతమంది ఆర్పీలకు ట్రైనింగ్? ఇచ్చామని, వారి ద్వారానే నమోదు చర్యలు తీసుకుంటామన్నామని వివరించారు. భద్రాద్రి జిల్లాలో చూసినట్లయితే 3,369 మెప్మా సంఘాలున్నాయి.

**అసలు ఉద్యమ్ ఆధార్ అంటే ఏంటి?**

ఇది మనదేశంలోని సూక్ష్మ, చిన్నతరహా, మధ్య తరహా పరిశ్రమల కోసం ఉద్దేశించిన ఒక ఉచిత, పేపర్‌లెస్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ అని చెప్పవచ్చు. ఈ రిజిస్ట్రేషన్ అనంతరం ఓ ప్రత్యేకమైన పన్నెండంకెల సంఖ్య మీకు లభిస్తుంది. ఈ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొందడం ద్వారా వ్యాపారాలకు సంబంధించి తక్కువ వడ్డీకీ రుణాలు, ప్రభుత్వ పథకాలు, ఇతర ప్రయోజనాలు అందుతాయి.

# లోకల్ అడ్రస్ ఉంటే చాలు

**- ఆంధ్రప్రదేశ్' ఉన్నా ఫ్రీ గానే ప్రయాణించొచ్చు**



**టి మీడియా,సెప్టెంబర్ 4,హైదరాబాద్:** తెలంగాణలో ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకం వల్ల మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేస్తున్న సంగతి తెలిసిందే. పథకం మొదలైనప్పుడు బాగానే ఉన్నా, తర్వాత అనేక సమస్యలు తలెత్తాయి. ఉచిత ప్రయాణం కావడంతో ఒక్కసారిగా బస్సుల్లో రద్దీ పెరిగింది. ఫలితంగా బస్సుల్లో సీట్లు దొరక్క ప్రయాణికుల మధ్య గొడవలూ చూశాం. ఈ క్రమంలో ప్రజలకు అవసరమైనన్ని బస్సులు లేవంటూ ప్రభుత్వంపై విమర్శలూ వెల్లువెత్తాయి. అలాగే కొన్ని స్టాపుల్లో బస్సులు ఆపడం లేదని, టికెట్ల కోసం రోడ్లపై బస్సులు ఆపేస్తున్నారన్న ఫిర్యాదులు అందాయి. కొందరైతే ఆర్టీసీ బస్సుల నిర్వహణను గాలికి వదిలేస్తున్నారంటూ సామాజిక మాధ్యమాల ద్వారా ఉన్నతాధికారుల దృష్టికీ తీసుకెళ్లారు. అయితే ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణించాలంటే గుర్తింపు కార్డు తప్పనిసరిగా ఉండాలి. ఆధార్?, ఓటర్? ఐడీ, పాన్?కార్డు వంటి వాటిల్లో ఏదైనా చూపించి ఉచితంగా ప్రయాణించవచ్చు. కొన్నిసార్లు ఇక్కడే సమస్య వస్తోంది. ఆధార్ ?కార్డులు ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు జారీ చేశారు. తెలంగాణ అని మార్పించుకోవాలి అంటే దానికి అఫిడవిట్ చేయించాలి. అందుకు రూ.200 నుంచి రూ.350 వరకు వసూలు చేస్తున్నారు. మార్పించుకున్నా, కొత్త ఆధార్ కార్డు రావడానికి వారం నుంచి రెండు వారాల సమయం పడుతుంది. దీంతో ఎవరూ ముందుకు రావడం లేదు. కార్డు మార్పించుకోకపోవడంతో కొన్నిసార్లు ప్రయాణాలకు ఇబ్బంది అవుతుందని మహిళలు వాపోతున్నారు. దీనిపై ఆర్టీసీ తాజాగా స్పందించింది.

**ఆర్టీసీ స్పందన ఇదే**

ఆధార్? కార్డులో తెలంగాణ రాష్ట్ర పరిధిలోని చిరుమానా ఉంటే చాలు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలను ఉచిత ప్రయాణానికి అనుమతిస్తామని గ్రేటర్ ఆర్టీసీ ఈడీ రాజశేఖర్? స్పష్టం చేశారు. ఆధార్? కార్డుల్లో స్థానిక చిరునామా ఉన్నప్పటికీ రాష్ట్రం పేరు ఆంధ్రప్రదేశ్? అని ఉంటుంది. దీంతో కొందరు ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు ఉచిత ప్రయాణానికి అనుమతి ఇవ్వడం లేదు. ఆధార్?కార్డులో ఏపీ ఉందని కార్డు చెల్లదని చెప్తున్నారు. ఉచిత ప్రయాణ సౌకర్యం పొందాలి అంటే ఆధార్? కార్డు మార్చుకోవాలని చెబుతున్న ఘటనలు ఇటీవల వెలుగులోకి వస్తున్నాయి. రాష్ట్ర విభజన తర్వాత ఆధార్? కార్డులను అప్?డేట్? చేసుకోకపోవడం వల్ల ఈ సమస్యలు తలెత్తుతున్నాయి. దీనిపై ఆర్టీసీ ఈడీ మాట్లాడుతూ వివరణ ఇచ్చారు. ఆధార్ కార్డుతో పాటు ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, ప్రభుత్వం జారీ చేసిన రెసిడెన్షియల్ అడ్రస్‌తో కూడిన గుర్తింపు కార్డులు కూడా చెల్లుబాటు అవుతాయని స్పష్టం చేశారు. కండక్టర్లు తిరస్కరిస్తే టోల్‌ఫ్రీ నంబరు 040 69440000 కు కాల్? చేసి ఫిర్యాదు చేయొచ్చని చెప్పారు.

## ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక ఎన్నికలు

జరపాలని నిర్ణయించింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని ఈ విషయమై పంచాయతీరాజ్, పురపాలక శాఖల కమిషనర్లకు లేఖలు పంపి ఏర్పాట్లు వెంటనేమొదలుపెట్టాలనిఆదేశించారు. ప్రస్తుత పదవీకాలం ముగింపు తేదీలు: ప్రస్తుత సర్పంచుల పదవీకాలం 2026 ఏప్రిల్‌లో ముగియనుంది. అదే సమయంలో నగరపాలక సంస్థలు, పురపాలక సంస్థలు, నగర పంచాయతీలలోని కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పదవీకాలం 2026 మార్చిలో పూర్తవుతుంది. అంటే ఈ రెండు కీలక స్థానిక సంస్థల పదవీకాలాలు మధ్య పెద్ద తేడా లేదు. కాబట్టి పదవీకాలం పూర్తయ్యేలోపు ఎన్నికల ప్రక్రియ ముగించేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు వేయాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఎన్నికల కమిషనర్ లేఖ ప్రకారం ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ ఇలాఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇప్పటి నుంచే ఏర్పాట్లు మొదలుపెట్టింది. 2025 అక్టోబరు 15వ తేదీలోపు - వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలి. అక్టోబరు 16 నుంచి నవంబరు 15వ తేదీలోపు - వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను సిద్ధం చేసి, ప్రచురించాలి. నవంబరు 1 నుంచి 15వ తేదీ లోపు - ఎన్నికల అధికారుల నియామకం జరగాలి. నవంబరు 16 నుంచి 30వ తేదీలోపు - పోలింగ్ కేంద్రాల ఖరారు చేసి, ఈవీఎంల సేకరణ, సిద్ధం వంటి ప్రక్రియలుపూర్తిచేయాలి. డిసెంబరు 15వ తేదీలోపు - రిజర్వేషన్లు ఖరారు చేయాలి. డిసెంబరు చివరి వారంలో - రాజకీయ పార్టీలతో సమావేశాలు జరిపి, సూచనలు స్వీకరించాలి. 2026 జనవరిలో - ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి, అదే నెలలో పోలింగ్ జరిపి ఫలితాలు ప్రకటించాలి. కొత్తగా ఎన్నికైన సభ్యులు సమయానికి బాధ్యతలు స్వీకరించి, అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగించగలరు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఈసారి మరింత పారదర్శకంగా, సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రణాళికలు వేసింది. ఓటర్ల జాబితాల ఖచ్చితత్వం, రిజర్వేషన్ల స్పష్టత, పోలింగ్ కేంద్రాల సమగ్ర ఏర్పాట్లు, ఈవీఎంలు సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే జిల్లా స్థాయి అధికారులకు సూచనలు చేసింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు 2026 జనవరిలో జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అక్టోబరు 2025 నుంచే సన్నాహాలు ప్రారంభించి, డిసెంబరులోనే అన్ని ఏర్పాట్లు పూర్తికానున్నాయి. ఈ విధంగా ఎన్నికల సంఘం ప్రణాళిక వల్ల స్థానిక సంస్థల పాలనలో ఎటువంటి ఖాళీ లేకుండా ప్రజాస్వామ్య వ్యవస్థ నిరంతరాయంగా కొనసాగుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు